

Certified Mutual Fund Distributor & Financial Consultant

RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation



RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 02 శనివారం సంపుటి : 28 సంచిక : 260


# దీపం పథకం 2 ను ప్రారంభించిన మంత్రి డోలా



అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 01): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ లో భాగంగా ఉచిత వంటగ్యాస్ పంపిణీ పథకాన్ని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం ఒంగోలు లో ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, కలెక్టర్ తమీమ్ అన్సారియా, బిజెపి, జనసేన నాయకులతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఇచ్చిన హామీ మేరకు మహిళలకు దీపావళి కానుకగా దీపం - 2.0 కార్యక్రమంలో భాగంగా సిలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జనసేన నాయకులు షేక్ రియాజ్, బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్, అధికారులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


# అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పింఛన్ల పంపిణి



## - నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 01): మండలం లోని తంగిరాలపల్లి గ్రామంలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఇంటింటికి తిరిగి అధికారులతో కలిసి పింఛన్ దారులకు పింఛన్లు పంపిణి చేశారు.నియోజకవర్గంలో ఉదయం 6 గంటలకే పట్టణం లో సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని, ప్రతి పింఛన్ దారునికి చంద్రన్న ప్రభుత్వంలో ఒకటో తేదీన పింఛన్ అందించడం జరుగుతుందని ఎరిక్షన్ బాబు తెలిపారు. మండలం లోని తంగిరాలపల్లి గ్రామంలో 20 లక్షలతో సీసీ రోడ్లు, ఊరి నుండి పాలెం కు 2లో

# ఈ నగర పంచాయతీకి ఏమైంది??



అగ్ని న్యూస్,గిద్దలూరు(నవంబర్ 01) : కొన్ని ప్రాంతాలలో పట్టపగలే వీధి దీపాలు వెలిగి ప్రజాధనం వృధా అవుతుంది.. మరికొన్ని ప్రాంతాలలో రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా సరిగా వెలగడం లేదు.గిద్దలూరు పోలీస్ స్టేషన్ రోడ్డు, రామాలయం వీధి, అమ్మవారి శాల పక్క సందు లలో ప్రస్తుతం రాత్రి సమయంలో 2లో

# ప్రభుత్వ స్థలాన్ని మసీదుకు ఇస్తే సహించేది లేదు





## - చైర్మన్ కు బీజేపీ నాయకులు కృష్ణారావు కు నడుమ తీవ్ర వాగ్వివాదం

## - మునిసిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన స్థానిక ప్రజలు

అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 01) : పట్టణం లోని కొండేపల్లి రోడ్డులో ఉన్న 245 గజాల మున్సిపల్ స్థలాన్ని ప్రజా ప్రయోజన అవసరాలకు వినియోగించాలని స్థానిక 22 వ వార్డు ప్రజలు డిమాండ్ చేశారు. మునిసిపల్ స్థలం ను మసీదు నిర్మాణం కోసం ఇస్తే సహించేది లేదని 2లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పించన్ల పంపిణి

మొదటి పేజి తరువాయి

54 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు మంజూరు చేశామన్నారు. అలాగే దరిమడుగు నుండి తంగిరాలపల్లి గ్రామానికి రోడ్డు గుంతల మయమైందని వాటిని మరమ్మతులు చేస్తామని, నియోజక వర్గంలో రోడ్ల మరమ్మతులకు 1.46 కోట్లు మంజూరు అయ్యాయని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుమ్మ గంగరాజు, జడ్డ రవి, జిల్లా సాంస్కృత అధ్యక్షులు వెన్న బోడి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చంద్రగుంట్ల నాగేశ్వరరావు, ఐటిడిపి జిల్లా అధ్యక్షులు నక్కా శ్రీను, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తోకల చిన్న పుల్లయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అబ్రహం, గుండంచర్ల సర్పంచి ఇండ్ల రామకృష్ణారెడ్డి, బీసీల కమిటీ మీడియా కోఆర్డినేటర్ తోకల ఎల్లయ్య తంగిరాల రామిరెడ్డి, మండల బీసీల అధ్యక్షులు కన్నెబోయిన సుబ్బయ్య, కోనంగి పాలంకయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని మసీదుకు ఇస్తే సహించేది లేదు

వారు హెచ్చరించారు. ఆ స్థలం సమీపంలో నివసించే హిందువులు అడ్డుకున్నా అధికారులు, కౌన్సిలర్ లు ఎలా స్థలాన్ని మసీదుకు ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు అని వారు ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం మునిసిపల్ కార్యాలయం ఎదుట స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా నిర్వహించారు.

### చైర్మన్ కు కృష్ణారావు కు తీవ్ర వాగ్వివాదం...

ధర్నా చేపట్టిన 22వ వార్డు ప్రజలు,మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ తో స్థలం విషయం పై మాట్లాడారు. ఈ క్రమంలో బీజేపీ నాయకులు కృష్ణారావు కు,మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల కు నడుమ తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని, కృష్ణారావు ను బయటకు పంపించారు. అనంతరం స్థానిక మహిళలు మాట్లాడుతూ మునిసిపల్ కౌన్సిలర్ లు, అధికారులు, స్థలాన్ని మసీదుకు ఇస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

## ఈ నగర పంచాయతీకి ఏమైంది??

మొదటి పేజి తరువాయి

వీధి దీపాలు  వెలగడం లేదు.నగర పంచాయతీ కార్యాలయంలో సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో ఎందుకు పర్యవేక్షణ చేయడం లేదో?.ఇటీవల కాలంలో దొంగతనాలు కూడా జరుగుతున్నాయి ..ఈ విధంగా చీకటిగా ఉండటం వలన దొంగలకు అనువుగా ఉంటుందని సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి వీధి దీపాలు వెలిగే విధంగా చేయాలని ప్రజలు వాపోతున్నారు.




## రోడ్డు ప్రమాదం... పలువురికి గాయాలు



అగ్ని న్యూస్,పొదిలి(నవంబర్ 01 ): మార్కాపురం అడ్డ రోడ్డు సమీపంలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది.ఎదురు ఎదురుగా రెండు ఆటోలు ఢీ కొన్న సంఘటన లో ఐదుగురికి గాయాలు అయ్యాయి . అందులో ఇద్దరు పిల్లలకు గాయాలు కావడంతో హాస్పటల్ కి తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## ఎన్ఎస్ కళాశాల లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 01) :ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ వ్యవసాయ ఉద్యాన మరియు లా కళాశాల నందు నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల  అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ .వి.ఎస్.కె రెడ్డి, పొట్టి శ్రీరాములు  చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి పొట్టి శ్రీరాములు యొక్క త్యాగాన్ని, తెలుగు ప్రజల కోసం ఆయన పోరాడిన విధానాన్ని వివరించారు. అమర జీవిగా  తెలుగు జాతి గుర్తు పెట్టుకునే రీతిగా తెలుగు వారికి తెలుగు మాట్లాడేవారు తెలుగు రాష్ట్రంగా ఉండాలని ఆయన యొక్క సంకల్పాన్ని నెరవేర్చడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

## కాలి బూడిద అయిన ద్విచక్ర వాహనం





అగ్ని న్యూస్, కంభం (నవంబర్ 01): కంభం పట్టణంలో సాయిబాబా గుడి దగ్గర నుండి కోనేటి వీధికి పోవు మార్గాన ద్విచక్ర వాహనం కాలి బూడిదైంది. సుమారు రాత్రి 11:30 సమయంలో ద్విచక్రవాహనం కాలుతున్నప్పుడు అక్కడ ఉన్న చుట్టు పక్కల వాళ్లు మంటలను చూసి భయభ్రాంతులకు గురై, ఎవరిదో ద్విచక్ర వాహనం కాలుతోందని, పక్కనే ఆటో ఉండగా, ఆటో వాళ్లను పిలిపించి ఆటోను పక్కకు జరిపించారు. అక్కడున్న వారిని అడగగా ఆ ద్విచక్ర వాహనం ఎవరిదో తెలియదని, ఎవరు కాల్చారో తెలియదని చెబుతున్నారు. ద్విచక్ర వాహనం పూర్తిగా కాలి బూదిదైంది. రాత్రి సమయంలో ఈ సంఘటన జరగడం వలన ఎటువంటి ఆస్తి నష్టం జరగలేదు, ఈ సంఘటన రాత్రి జరగడం వలన ఎవ్వరికి తెలియదని అక్కడి ప్రజలు తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములుకు నివాళి



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 01): ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భముగా రాచపూడి పుల్లయ్య ధర్మ సత్రము వద్ద ఆంధ్ర రాష్ట్ర అవతరణకు మూలకారకుడైన పొట్టి శ్రీరాములు, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు వాసవి విజన్ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, వాసవి విజన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, వాసవియన్ బైసాని నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(నవంబర్ 01) : ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే పీరా మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం నేటివరకు దేశములోని అసంఘటిత కార్మికుల కోసమే నిరంతరము ఎనలేని పోరాటాలు నిర్వహించి అనేక కార్మిక చట్టాల్ని తెచ్చిన చరిత్ర ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు. ఆ చట్టాలను కాపాడుకునే బాధ్యత మనందరి మీద ఉన్నదని తెలిపారు. గౌరవ అధ్యక్షులు ఆవుల యోగయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఏఐటీయూసీ కీలకపాత్ర పోషించిందని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యదర్శి ఎస్కె అన్వర్ భాష, పిచ్చిరెడ్డి, కోశాధికారి జానీ భాష, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 01) : స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని ముందుగ తెలుగు తల్లి,అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్నామనే భావనతో ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిమాండ్ కు బీజం పడిందని, ఈ క్రమంలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ఉద్యమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. 1953 నవంబర్ 1న తెలుగు మాట్లాడే 11 జిల్లాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఆంధ్రరాష్ట్ర అవతరణ మూర్తిని మరిచారు..!



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 01): మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో గల పొట్టి శ్రీరాములు పార్క్ లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ మూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి దండ వేసి నివాళులు అర్పించే నాథుడే కరువయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవంను నవంబరు 1వ తేదీగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఖరారు చేసింది. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్ గా మారింది. దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన అమలైన నిజమైన రోజది. ఆ రోజునే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటూ వచ్చారు. మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించాడు. చాలా మామూలుగా ప్రారంభమైన దీక్ష, క్రమంగా ప్రజల్లో అలజడి రేపింది. డిసెంబర్ 15 శ్రీరాములు ఆత్మార్పణ రోజు!! ఉదయం నుంచే ఆయన స్పృహలో లేరు. కళ్లు తెరిచారు. అంతలోనే మూతలు పడపోయేవి. చేతులు కదిపేందుకు కూడా శక్తి లేదు. 15.8 కేజీలు బరువు తగ్గారు.నాడి కదలిక, శ్వాసతీరుల్లో మార్పు వచ్చింది. 16 గంటలపాటు మూత్రం స్తంభించింది. రాత్రి 11.23 గంటలకు పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్నాడు.తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించి అమరుడైన అమరజీవికి పూల దండ వేసే నాథుడు కరువు అవడం చాలా బాధించే విషయం.

## దీపం పథకం 2 ను ప్రారంభించిన కందుల రామిరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 01): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకం లోని దీపావళి కానుక మహిళల సేవలో దీపం 2 ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో గల శ్రీ ఉదయ్ భారత్ గ్యాస్ ఏజెన్సీలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం తహశీల్దార్ చిరంజీవి,ఎంపీడీఓ శ్రీనివాసులు,గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పరమేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పిచ్చి కుక్క స్వైర విహారం



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 01): పట్టణం లోని నంద్యాల రోడ్డు కారు స్టాండ్ వద్ద,గిద్దలూరు పట్టణంలోని కోటగడ్డ సచివాలయం ఎదురుగా పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. ఒక యువకుడు తన షాపు వద్ద నిలబడి ఉండగా అటుగా వెళుతున్న ఒక పిచ్చికుక్క అతని మీద దాడి చేసింది. ఈ దాడిలో చెయ్యి పై గాయపరిచి, వేలును కూడా కొరికింది.వెంటనే అతని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.

## అమరజీవికి ఘన నివాళులు అర్పించిన ఎంపీపీ



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 01): మండల కేంద్రమైన తర్లుపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర పితామహుడు పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు ప్రావీణ్యం కలిగిన ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని పొట్టిశ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు కోల్పోయి తెలుగు ప్రజలకు ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకొచ్చారని అలాంటి మహనీయుడిని అందరం స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులుసూరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, ఈపిఓ ఆర్డీ టి సుకుమార్, సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వర రెడ్డి సిబ్బంది, ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# ఆనందంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

**- యం ఈ ఓ ఆంజనేయులు**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 01) : మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలు జరిపినట్లు యంఇఓ ఆంజనేయులు తెలిపారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు కావాలని కలలు కన్న పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రతీకగా ఏర్పడిన మొదటి భాషా ప్రాతిపదిక రాష్ట్రమని ప్రస్తుతం విడిపోయిన తెలంగాణ తో కలిసి ఆంధ్రప్రదేశ్ 1956 నవంబర్ 1 న ఏర్పడిందని అందులో పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహార దీక్ష , ప్రాణ త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. యం ఈ ఓ మల్లు నాయక్ మాట్లాడుతూ పట్టుదల, కార్యదీక్ష, చిత్తశుద్ధి అంకిత భావాలు గల పొట్టిశ్రీరాములు ఆశయాలు అందరికీ శిరోధార్యమని అందరూ అనుసరించాలని అన్నారు.ముందుగా యం పి పి ఎస్ చర్లో తండా పాఠశాలలో టీవీ ద్వారా విద్యార్థులకు పొట్టి శ్రీరాములు గొప్పతనం గురించి యం ఈ వివరించారు. యం ఆర్ సి కార్యాలయ సిబ్బంది తో కలసి పొట్టి శ్రీరాములు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యాసాంస్కృతిక కార్యక్రమాలు , వేషధారణలు చక్కగా అలరించాయన్నారు.ఈ కార్యక్రమంలో యంఇఓల తో పాటు ఉపాధ్యాయులు పిట్టా ,శ్రీనివాస్ శ్రీకాంత్, సి ఆర్ యం టీ లు కోటేశ్వరరావు , మూర్తి ,తదితరులు పాల్గొన్నారు.



# పిడతల విజయ్ కుమార్ కు ఘన నివాళి అర్పించిన సాయి కల్పనా రెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 01): నిరాడంబరుడు, నిగర్వి ప్రజల మనిషి గిద్దలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పిడతల విజయకుమార్ రెడ్డి 71 వ జయంతి వేడుకలు ఆయన స్మారక మందిరమున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారి సతీమణి గిద్దలూరు మాజీ శాసన సభ్యురాలు పిడతల సాయి కల్పనా రెడ్డి, ఆయన సమాధి వద్ద పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. పోలిరెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.








## ఇంజనీరింగ్ విద్యార్థుల తో సమావేశమైన పోలీసు అధికారులు

### - ఘర్షణలకు పాల్పడితే జీవితం నాశనం అవుతుంది
### - డిఎస్పీ నాగరాజు

అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 01) : మార్కాపురం మండలం లోని దరిమడగు గ్రామంలో కల ఇంజనీరింగ్ విద్యార్థులతో పోలీస్ అధికారులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఇటీవల దరిమడుగు సమీపంలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల నడుమ ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఘర్షణలను నియంత్రించేందుకు పోలీస్ అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఎస్పీ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆవేశాలకు లోనై ఘర్షణలకు పాల్పడితే భవిష్యత్తు జీవితాన్ని నాశనం చేసుకోవాల్సి వస్తుందని వివరించారు. ఆవేశాలకు లోను కాకుండా సమన్వయంతో అందరూ కలిసిమెలిసి జీవించాలని హితవు పలికారు. మార్కాపురం సిఐ సుబ్బారావు మాట్లాడుతూ చిన్నచిన్న సంఘటనలు పెద్దవిగా చేసుకొని అనవసరంగా కేసుల్లో ఇరుక్కోవద్దని సలహా ఇచ్చారు. అలా కాదని ఇష్టారీతిన వ్యవహరిస్తే కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకుంటారని హెచ్చరించారు. గ్రామీణ ఎస్సై అంకమ్మరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కళాశాలల అధ్యాపకులు, మేనేజ్మెంట్ పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ లబ్ధి



### - అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఉచిత సిలిండర్

అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 01):స్థానిక పంచాయితీ కార్యాలయం ఆవరణములో సి యం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలలో సంవత్సరానికి 3ఉచిత సిలిండర్ ఇస్తానని మాట ఇచ్చి దీపావళి పండుగ రోజు  ప్రవేశపెట్టిన దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ ని అర్హులైన పేదలందరికీ పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా పెద్దారవీడు మండల తహసిల్దార్  శైలేంద్ర కుమార్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తానని నేడు ప్రారంభించడం శుభసూచకమని ఆయన తెలిపారు. పెద్దారవీడు పంచాయతీ పరిధిలో ఆధార్, బ్యాంక్ అకౌంట్ లింకు కానివి 310 పేర్లు ఉన్నదని, వారు బ్యాంకుల వద్దకు వెల్లి లింకు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం పెట్టే ప్రతి సంక్షేమ పథకం రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ లబ్ధి చేకూరుస్తామని ఆయన తెలిపారు. ఒక సంవత్సరానికి 2630 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జాన్ సుందరం, మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గుమ్మా గంగరాజు, సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డిడి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపి, పెద్దారవీడు ఎంపీటీసీ గొట్టం వేణుగోపాల్ రెడ్డి, గుండంచర్ల సర్పంచి ఇండ్ల రామకృష్ణారెడ్డి, దేవరాజు గట్టు ఎంపిటిసి దండ వెంకటేశ్వర రెడ్డి, వీఆర్వో కృష్ణ, పంచాయతీ సెక్రెటరీ గోవింద రెడ్డి, నాయకులు గొట్టం వెంకట్ రెడ్డి, గొట్టం రామకృష్ణారెడ్డి, వల్లూరు సుబ్బారెడ్డి, వారి యోగయ్య, జానపాటి కోటేశ్వరరావు, వెన్న వెంకట్ సుబ్బారెడ్డి, గొట్టం వెంకటేశ్వర్ రెడ్డి, గొట్టం శివశంకర్ రెడ్డి, గొట్టం నారాయణరెడ్డి, యానా వెంకటేశ్వర్లు, చెన్న బోయిన శేఖర్, టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు లబ్ధిదారులు మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పండుగ పనులు డిసెంబర్ లోగా పూర్తి చేయాలి

**- కలెక్టర్ తమీమ్ అన్సారియా**



అగ్ని న్యూస్, ఒంగోలు (నవంబర్ 01): జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా  ఉపాధి హామీ పథకం కింద  చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ డ్రెయిన్  పనులు  ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి నాణ్యతతో పూర్తి చేసేలా  ప్రత్యేక శ్రద్ద  చూపాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డ్వామా, పంచాయతీ రాజ్  ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని  సమావేశ మందిరంలో  శుక్రవారం జిల్లా కలెక్టర్  తమీమ్  అన్సారియా,  డ్వామా, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై  2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా  మంజూరైన  1140 కొత్త పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా   ఉపాధి హామీ పథకం కింద   చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్  ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా  ప్రత్యేక శ్రద్ద  చూపాలని స్పష్టం చేసారు. ఈ పనులకు సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఒంగోలు, దర్శి, ఎస్ఎన్ పాడు నియోజక వర్గాల పరిధిలోని మండలాల్లో చాలా వరకు పనులు ప్రారంభం కాలేదని,  ప్రారంభం కాని పనులన్నీ వారం  రోజుల్లో మొదలు పెట్టాలన్నారు.  మండలాల వారీగా పనులకు సంబంధించి వారం వారం లక్ష్యాలను  నిర్దేశించుకొని ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా  ప్రణాళికలు  రూపొందించుకోవాలని  జిల్లా కలెక్టర్, ఎఈ లను ఆదేశించారు. ఇసుక సరఫరా కు సంబంధించి ఏవైనా సమస్యలుంటే  ముందుగానే తెలపాలన్నారు.  జరిగిన పనులకు సంబంధించి  బిల్లులు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో  అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, పంచాయతీ రాజ ఎస్.ఈ  బ్రహ్మయ్య, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యుఎస్ శాఖల ఈ.ఈ లు, డి.ఈ లు, ఏఈ లు తదితరులు  పాల్గొన్నారు.


# ఏపీలో మహిళలకు మరో శుభవార్త




(అగ్ని ప్రతినిధి, అమరావతి)ఏపీలో మహిళలు అందరూ ఎదురు చూస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఉచిత బస్సు పథకం ఎప్పటి నుంచి ప్రారంభం అవుతుందో చెప్పుకొచ్చారు. సంక్రాంతి పండుగ లోపు ఆర్టీసీ బస్సుల్లో మహిళల కు ఉచితంగా ప్రయాణం పథకాన్ని అమలు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. సంక్రాంతి లోపల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం చేసే చర్యలు తీసుకుంటామని చెప్పారు.



# ఆ స్థలాన్ని ఏ మతం వారికి ఇవ్వం


తేది:01.11.2024,
మార్కాపురం.

పత్రికా ప్రకటన

మార్కాపురం పట్టణ పరిధిలోని మార్కాపురం - కొండేపల్లి రోడ్ లోని సర్వే నెం.343A నందలి 224.79 చ.మీ విస్తీర్ణం గల స్థలము విషయమై ముస్లిం మత పెద్దలు తాము ఆ స్థలములో ఏ విధమైన ప్రార్థనా మందిరములు,ఇతర కట్టడములు చేయబోమని, ఆ స్థలముతో తమకు ఏ విధమైన సంబంధము లేదని తీర్మానించి తెలిపినారు. కావున సదరు స్థలము విషయమై ఎవరూ ఏ విధమైన ఆందోళన చెందవద్దని, ఆ స్థలమును ప్రభుత్వేతర కార్యక్రమాలకు కాకుండా కేవలము మార్కాపురం మునిసిపాలిటి ఆధీనములో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధముగా చూడగలమని సర్కిల్ ఇన్స్పెక్టర్, మార్కాపురం వారు, మునిసిపల్ కమీషనర్, మార్కాపురం పురపాలకసంఘము వారు తెలియజేసియున్నారు .

01/11/24
సర్కిల్ ఇన్స్పెక్టర్
మార్కాపురం పట్టణం

1-11-24
మునిసిపల్ కమీషనర్
పురపాలకసంఘము

## - హామి ఇచ్చిన అధికారులు

అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 22 వ వార్డు లో ఉన్న మున్సిపాలిటీ స్థలాన్ని ఏ మతం వారికి ఇవ్వం అని మునిసిపల్ కమిషనర్ నారాయణరావు,సీఐ సుబ్బారావు లు లిఖితపూర్వకంగా హిందూ సంఘాల ప్రతినిధులకు హామీ ఇచ్చారు. సదరు స్థలం మసీదు కు ఇవ్వడం కోసం కౌన్సిల్ తీర్మానం చేయాలని నిర్ణయించింది.దీంతో స్థానికులు పెద్ద ఎత్తున దానికి వ్యతిరేకంగా కదం తొక్కారు.ఎమ్మెల్యే వద్ద ఆందోళనకు దిగినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో స్థానికులు, హిందూ సంఘాల ప్రతినిధులు మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ తో, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వీరిరువురి నడుమ తీవ్ర వాగ్వివాదం జరిగింది. పెద్ద పెద్దగా అరుచుకుంటూ సవాళ్లు విసురు కోవడం వల్ల పోలీసులు బరిలోకి దిగి, బీజేపీ నాయకులు కృష్ణారావు ను బయటకు పంపించారు. ఇక హనుమాన్ శోభా యాత్ర కన్వీనర్ సిరసనగండ్ల శ్రీనివాస్, మునిసిపల్ కార్యాలయం ముట్టడి, అవసరమైతే ఆమరణ దీక్ష కు సిద్ధం అవుతామని ప్రకటించారు.పరిస్థితిని ఇంటెలిజెన్స్ వర్గాలు నిశితంగా పరిశీలించి, స్థానిక అధికారులను అలెర్ట్ చేశాయి. ఆర్టీఐ కార్యకర్త నారాయణ చార్యులు, మునిసిపల్ యాక్ట్ ప్రకారం, ప్రభుత్వ స్థలాన్ని మసీదుకు ఎలా ఇస్తారని కోర్టుకు వెళ్ళేందుకు సిద్ధం అయ్యారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అధికారులు స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం లేదు అని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. దీంతో హిందూ సంఘాల ప్రతినిధులు, స్థానికులు ఆందోళన విరమించారు.








Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)